# భవిత


**డా॥ ఈడుపుగంటి పద్మజారాణి**

ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.

జ్యోతిష్య వాస్తు పండితురాలు

శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814

www.padmajaastro.com




ఈడుపుగంటి పద్మజారాణి గారికి నమస్కారాలతో... నేను ప్రతివారం సూర్య ఆదివారం అనుబంధంలో మీ శీర్షిక చదువుతుంటాను. జ్యోతిష్యంలో మీరిచ్చే సలహాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నాయని తెలిసి.. మీకు ఈ ఉత్తరం వ్రాస్తున్నాను. నేను దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్నాను. నా పుట్టిన తేది 20-7-1958, సమయం పగలు 2.45 ని॥. నా ఉద్యోగం 20-10-1994లో ఖరారైంది. అయితే.. నేటికీ జీతభత్యాలు అందుకోవడం లేదు.

– హనుమంత వఝుల సూర్యనారాయణమూర్తి

మీ సుదీర్ఘ ఉత్తరాన్ని చదివాను. మీ బాధ సంపూర్ణంగా అర్థమైంది. జాతక ప్రకారం.. మీ నక్షత్రం పుబ్బ, 3వ పాదం, వృశ్చిక లగ్నం, సింహరాశి. 2009 నుండి గురు దశ నడుస్తున్నది. 2012 వరకు శని అంతర్దశ. ఏలినాటి శని ప్రభావం వల్ల 2012 వరకు మీ పరిస్థితులు దాదాపు ఇలాగే కొనసాగుతాయి. మీ ఇంటికి పశ్చిమ వాయువ్య దోషం ఉన్నట్లు అనిపిస్తున్నది. అయినా.. మీరు చింతించాల్సిన పనిలేదు. క్రింద సూచించిన కొన్ని పరిహారాలను పాటిస్తే.. మీ సమస్యలు చాలావరకు తొలగిపోతాయి.

**పరిహారాలు...**

★ కెంపు, పుష్యరాగం (2 క్యారెట్లు) కలిపి కుడిచేతి చూపుడువేలు లేదా ఉంగరం వేలికి.. ఆదివారం/గురువారం ఉదయం 6-7 గంటల మధ్య ధరించండి.

★ ఇంటి వాస్తు సరిచేసుకోవాలి.

★ ప్రతి సోమవారం దేవాలయాన్ని సందర్శించాలి.

★ నవరత్నాలు... ముఖ్యంగా ముత్యం, డైమండ్ వంటివి ఉంటే వెంటనే తీసెయ్యండి.

★ శని, గురు, రవిలకు శాంతి హోమం (శని/ఆది/గురు వారాల్లో) జరిపించండి.

★ దాదాపు 7 సంవత్సరాల నుండి శని ప్రభావం వల్ల మీరు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు కావున ఈ పరిహారాలు తప్పకుండా పాటించాలి.

★ 'పుత్రయోగం' అనేది భార్యాభర్తల జాతకాలు చూసి నిర్ధారించాల్సివుంటుంది. కనుక మీ జాతక చక్రం సరిపోదు.

★ వ్యక్తిగత జాతక పరిశీలన అవసరం. కావున మీరు అపాయింట్‌మెంట్ తీసుకొని కలవండి.

ప్రతి రోజు చంద్రునికి (ఏ సమయంలోనైనా) 3 నెలలపాటు నమస్కారాలు చెయ్యటం అత్యవసరం.

★★★

**పేరు: వి.దుర్గాప్రసాద్**

**పుట్టినతేది: 26-02-1956**

**సమయం: ఉదయం 10.30 ని॥**

**జన్మస్థలం: నిడదవోలు**

**ప్రశ్న: నా భవిష్యత్తు ఎలా వుంటుంది? నాకు ద్వికళత్ర యోగం ఉన్నదా? లేదా? నా జాతక ఫలితాలు సంపూర్ణంగా తెలుపగలరని ప్రార్థన.**

మీకు కళత్ర సమస్య బాగావుంది. అంటే ఎవరినీ చేసుకున్నా.. రెండో వివాహం అయినా పరిస్థితి ముందులానే ఉంటుంది. మీ వ్యక్తిత్వాన్ని కొంత మార్చుకోవాల్సివుంటుంది. మీ కుండలి ప్రకారం స్త్రీలతో సఖ్యత తక్కువ. కొందరి జాతక చక్రాల్లో కొన్ని రకాల ఇబ్బందులు ఉంటాయి. కొందరికి పిల్లలు, కొందరికి వృత్తి, కొందరికి ధనం. మీ చక్రంలో కళత్ర సమస్య తీవ్రంగా ఉన్నది. అందువల్ల మీరు మంచి జ్యోతిష్యుని సలహా మేరకు పరిహారాలు తప్పకుండా పాటించాలి.

**కొన్ని పరిహారాలు...**

★ పుష్యరాగం, పగడం, ముత్యం లాంటి రత్నాలుంటే తీసెయ్యండి.

★ ఆగ్నేయ దోషం లేకుండా చూసుకోండి.

★ ప్రతి సోమవారం శివాలయ సందర్శన మంచిది.

★★★

పేరు: కె.సాగర్

పుట్టిన తేది: స్కూల్ డేటాఫ్ బర్త్ ప్రకారం 1979 అని వుంది. తేదీ గుర్తులేదు.

ప్రశ్న: చిన్ననాటి నుండి కష్టాలే. నేను అందర్నీ నమ్ముతాను. అందరూ నన్ను మోసం చేస్తారు. నా వివాహ సమయంలో నా భార్య పేరు ఎ.రజని రాజేశ్వరి నా జాతకానికి సరిపడదం లేదని కె.మహేశ్వరిగా మార్చి పెళ్లి చేశారు. అయినా మేం ఎప్పుడూ సుఖంగా వున్నది లేదు. నాకు సరైన పరిష్కార మార్గం చూపండి.

మీ వేదన అర్థమైంది. కొన్ని పరిహారలతో మీకు న్యాయం జరుగుతుంది. భార్యాపిల్లలతో కలిసి ఆనందంగా జీవిస్తారు.

పరిహారాలు...

★ ముందుగా.. మీ చేతికి ఏవైనా అనవసర రత్నాలుంటే తీసెయ్యండి.

★ మీ భార్యకు నవంబర్ దాకా ఏలినాటి శని, మీకు అష్టమ శని ఉండడం వల్ల మీకు ఈ చికాకులన్నీ.

★ మీరిరువురూ ఎటువంటి రత్నాలు ధరించకూడదు.

★ 'సుమంతో సుమంతో కార్య వీర్యార్జునాయ నమః' అని, 'శ్రీరామ జయరామ, జయ జయ రామ' అని రోజుకు రెండు గంటలు పైగా జపించండి. అన్నీ అనుకూలంగా మారతాయి.

★★★

నేను చాలాకాలంగా బయటకు వెళ్లి ఉద్యోగం చేయలేని పరిస్థితిలో నిరుద్యోగంతో ఉన్నాను. నేను చేయగలిగే సులువైన పార్ట్‌టైమ్ నాకు ఎప్పుడు వస్తుంది? ఆర్థిక సమస్యలు ఎప్పుడు పరిష్కారం అవుతాయి? ఎప్పుడు వేరే ఇంటికి వెళ్లిపోయి స్వతంత్రంగా బతుకుతాను తెలుపగలరు.

– పి.పద్మశేఖర్ వర్మ, భీమునిపట్నం.

మీరు నవంబర్/డిసెంబర్ దాకా ఓపిక పట్టాలి.

**పరిహారాలు...**

★ శనీశ్వరునికి తైలాభిషేకం.

★ నల్ల కుక్కకి రొట్టె పెట్టండి.

★ 'క్రీం అచ్యుతానంద గోవింద' అని, 'శ్రీరామ జయరామ, జయ జయ రామ' అని నిత్యం పారాయణ చేయండి.

---

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ............................ పుట్టిన తేదీ : ............................

పుట్టిన సమయం : ..................... పుట్టిన వూరు (మండలం) : .............

ప్రశ్న : ............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత' 'సూర్య' ఆదివారం *సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33, ఫ్యాక్స్: 040 2360 0024.* sunday@suryaa.com